Vaartha 01- 28/01/14

# మనిషి అభివృద్ధికి ఇంజనీరింగే ఆధారం

సుల్తాన్‌బజార్, జనవరి27 ప్రభాతవార్త: మనిషి అభివృద్ధి అనేది ఒక ఇంజనీరింగ్‌పై ఆధారపడి ఉంటుందని హైదరాబాద్ మెట్రోరైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌వివిఎస్.రెడ్డి అన్నారు. సోమవారం రెడ్‌హిల్స్‌లోని ఫ్యాప్సి భవన్‌లోని సురానా ఉద్యోగ్ ఆడిటోరియంలో ఇండియన్ ఇనుస్ట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్‌విఎస్.రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటి ప్రపంచంలో ఇంజనీరింగ్ వ్యవస్థ యొక్క ప్రభావాన్ని వివరించారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారికి విరివిరిగా అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ మెట్రోరైలును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. మిగతా నగరాలలోని స్టేషన్లలాగా కాకుండా హైదరాబాద్ మెట్రోరైలును లాభాలబాటలో నడిచే విధంగా తీర్చిదిద్దుతానన్నారు. నగరంలోని మియాపూర్, ఉప్పల్ రైల్వే డిపోలలో ఇప్పటికే నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని ఆయన తెలిపారు. అధునాతనమైన సౌకర్యాలతో మెట్రోరైల్ స్టేషన్ల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఢిల్లీలో మొట్టమొదటిసారిగా మెట్రోరైలు పనులు పూర్తికావడానికి ఏడున్నర సంవత్సరాలా సమయం పట్టిందని. కాని హైదరాబాద్ మెట్రో రైలు పనులు వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. 72 కిలోమీటర్ల మెట్రో రైలు నిర్మాణాన్ని 14,000కోట్ల రూపాయలతో వ్యయంతో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.

గ్లోబల్ వారింగ్ కాలుష్యం అనేది ఇబ్బందికరంగా మారిందన్నారు. ప్రతి పనిలో ఇంజనీరింగ్ అనేది క్వాలిటీ లైఫ్‌ను ఇవ్వడానికి ఉపయోగపడుతుందన్నారు. ఇది రూపం లేనిది, గుణంలేకున్న ఏవిధంగానైనా దూసుకువెళ్తుందన్నారు. అనంతరం మెట్రో రైలు వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. ఈ కార్యాక్రమంలో చైర్మెన్ ఎస్. చంద్రుడు, అధ్యక్షులు జయరామన్, డాక్టర్ ఎన్. జాన కిరామ్, ఎస్‌యం. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.